సృష్టి అంటే ఏమిటి? సృష్టి అనగా మనదృష్టి యొక్క reaction, reflection sound. బ్రతికినంత వరకు మనము సృష్టిని మరచటానికి వలులేదు. ఈ సృష్టికి మూల కారణము ఏమిటి? అదే మనస్సు. మనసే లేకుండిన దృష్టికి ఏ సృష్టి కూడా కనుపించదు. నీ మనస్సు ఎక్కడో వుండేనప్పుడు నీదృష్టి ప్రజలమీద వుండినప్పటికి ఎంతమంది ప్రజలు వున్నారు ఎవరు ఎక్కడ వున్నారు కూడా నీకు కనుపించదు. కనుక యీ సృష్టి కంతా దృష్టియే కారణము. దృష్టికి ఆధారము మనస్సు. కనుకనే 'మనోమూల మిదం జగత్' అని జగత్తునకంతా మనసే మూలకారణము. మనసు లేనప్పుడు సృష్టి లేదు. దీనికి చక్కని ఒక అనుభూతి. నిద్రలో నీకు దృష్టి లేదు. ఈ దృష్టికి మనసు లేదు. అప్పుడు జగత్తు కూడా లేదు నీకు. గాఢ నిద్రలో జగత్తూ లేదు, దృష్టి లేదు, మనస్సూ లేదు. ఎప్పుడు నీ నిద్రనుండి మేలుకొందువో దృష్టి మేలుకొంటుంది. ఈ దృష్టినుండి సృష్టి అంతా మేలుకొంటుంది. ఈ దృష్టినుండి సృష్టి అంతా కనుపిస్తుంది. ఈ రెండింటికిని మనసే కారణం. కనుక యీ మనస్సు అనే దానిని మనము కొంతవరకు గుర్తించుటకు ప్రయత్నించాలి. ఈ మనస్సు యింద్రియ రాజ్యమునకు రాజు. మనము యీ రాజ్యమును జయించాలనుకుంటే కేవలం సిపాయిలను మాత్రమే వశము చేసుకున్నంత మాత్రమున చాలదు. ఈ సిపాయిలే యింద్రియములు. ఇంద్రియములను వశము చేసుకున్నప్పటికిని రాజు మంచి భద్రముగా వుంటాడు. కనుక సిపాయిలతో పాటు రాజును కూడా వశం చేసుకోవాలి. అప్పుడే యీ రాజ్యమును జయించిన వారమవుతాము. ఇక్కడ మనోరాజ్యమునకు ప్రధానమైనవాడు బుద్ధి. మనస్సు అనే రాజునకు బుద్ధి అనేది adviser. ఈ advisor సరైన advice యిస్తాడు. కాని అప్పుడప్పుడు మనస్సనే రాజు అహంకారము చేత దీని యొక్క advice నాకెందుకు అని కొంచెం స్వతంత్రించి పొరపాటున దిగుతూ వుంటాడు. కనుక మనస్సనే రాజుకు ఎప్పుడూ అహంకారమనేది చుట్టూ ఆవరించి వుంటుంది.

ఈ మనస్సు యొక్క స్వభావము ఏమంటే ఏకత్వము తనకిష్టము లేదు. ఈ మనస్సుకు అనేకత్వము చాలాప్రీతి. ప్రతి వస్తువును తనకు అనుకూలముగా తనకు అనేక రకములుగా ముక్కలు ముక్కలు చేస్తుంది. ఇప్పుడు ఒక చిన్న ఉదాహరణము. మరు బుష్‌కోటు కుట్టించుకోవాలని రెండు మీటర్లు ఒక shirting cloth తెచ్చారు. ఈ యీ cloth అలంకరించాలి అని ఆశ కలిగినప్పుడు యీ మనస్సు వూరికే వుండదు. ముక్కలు ముక్కలుగా చేస్తుంది. hands గా cut చేస్తుంది. bodyని cut చేస్తుంది. pockets cut చేస్తుంది. అన్ని ముక్కలు ముక్కలు చేస్తుంది. ఈ విధముగా మనస్సు

మనస్సు ఏకంగా వున్న దానిని ముక్కలు చేస్తుంది. కాని ముక్కలు చేసినంత మాత్రమున ఆనందముగా ధరించలేదు. బుద్ధి విచారిస్తుంది. ఏకముక్క కట్టుకొని వుండినా బాగుండేది. కాని ముక్కలు ముక్కలు చేసినాడే యీ పిచ్చిరాజా అని ఆముక్కలన్నీ చేర్చి ఒక suit గా తయారు చేస్తాడు. అప్పుడు ఆ ముక్కలన్నీ suit గా చేసి ఓ పిచ్చిరాజా ధరించు అంటాడు. ఈ ముక్కలు చేసేది కత్తెర. కుట్టేది సూది. కాబట్టి యీ కత్తెర, సూది అనే మనోబుద్ధులు ప్రతి ఒక్కరి దగ్గర వుంటున్నాయి. వాటిని సరైన రీతిలో ఉపయోగపెట్టుకొనేదిగా చూసుకోవాలి.

ఈ విధమైన రోజుల్లో మానవత్వమనేది క్రమక్రమేణా నైతిక విలువలు కోల్పోతూ వున్నది. మనస్సు స్వతంత్రించి తాను ముందుకు పోరాదు. తనకు వచ్చిన సంకల్పములను బుద్ధితో సంప్రదించాలి. బుద్ధిలో కొంతవరకు విచారణ చెయ్యాలి. బుద్ధి adviser. అప్పుడు యీ బుద్ధి, మనస్సు రెండూ చేరి కొంతవరకు సంప్రదించి నిర్ణయానికి వస్తుంది. Right, wrong యీ రెండింటిని విచారణ చేసే శక్తి ఒక్క బుద్ధికి మాత్రమే వుంది. కాని మనస్సుకు లేదు. మైండ్‌కు కేవలము సంకల్ప శక్తి మాత్రమే వుంటున్నది. మనస్సనగా ఏమిటి 'సంకల్ప వికల్పకాత్మకం మనః' సంకల్పవికల్పాలే కూడి వుంటున్నది. నిరంతరము మననం చేసేదే మనస్సు. కాని బుద్ధి think చేయదు analyse చేస్తుంది. Is it good or bad అని విచారణ చేస్తుంది. ఒక పరిశీలన చేసి ఒక నిర్ణయానికి రావటమే సరైన మార్గము. బుద్ధి తన స్వశక్తితో తాను విచారణ చేయదు. అది సత్ అనే చైతన్యములో కొంతవరకు కలిసి వుంటుంది. ఈ సత్ నుండి వచ్చినది consciousness దానితో కొంతవరకు సంప్రదిస్తుంది. అదే సాక్ష్యం. అదే చిత్ అంటారు. దానినే awareness అంటారు. awareness లో బుద్ధి కలసినప్పుడే సరియైన నిర్ణయానికి వస్తుంది. ఈ సరియైన నిర్ణయాన్ని యీ మనస్సు అనుసరించినప్పుడు యిది మోక్షప్రాప్తి.

కాని బుద్ధి యీ consciousness ను యే మాత్రము లెక్క చేయకుండా తన స్వశక్తైన తాను ఆధారపడి తాను ప్రవేశించినప్పుడు అది బంధకారణమవుతుంది. కనుకనే 'మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః'. మనస్సు బంధనకు మోక్షమునకు కారణము.

మనసు కారణంబు మరియెందు వుండిన
ఊరుగాని అడవిగాని మోక్షము ఇవ్వలేదు.

మోక్షమిచ్చేది మనస్సే. అడవికి పంపేది మనస్సే. బంధించేది మనసే. ఇంద్రియములను బంధించేది మనస్సే. ఈ ఇంద్రియములకు అతీతమైన దివ్యత్వమును సాధించేది మనస్సే. ఈ మనస్సనేది ఏమిటి? ఆత్మకు మూడు రకమైన స్వరూపాలున్నాయి. ఒకటి మనస్సు రెండవది బుద్ధి. మూడవది

సంస్కారము. ఈ మూడింటి సమ్మిళితమైన స్వరూపమే ఆత్మ. కనుక ఆత్మ అంటే మనస్సు, బుద్ధి, సంస్కారము యీ మూడింటి యొక్క సమ్మిళితమైన స్వరూపమే. కనుక మనస్సంటే ఆత్మ యొక్క సంకల్ప శక్తియే యని మనము విశ్వసించాలి. ఆత్మ యొక్క సంకల్ప శక్తిగా వుండినప్పుడు నేను ఆత్మ యొక్క సంకల్ప శక్తిననుకుంటే అది సరియైన మార్గమును అనుసరిస్తుంది. కానీ కొన్ని లౌకికమైన వ్యవహారములలో, అభీష్టములలో ఆశలలో అభివృద్ధి గాంచిన మనస్సు యీ మనస్సును మరచిపోతుంది. నేను ఎక్కడనుండి వచ్చాననే విషయము మరచిపోతుంది. నేనే సర్వశక్తిని అని అహంకారముగా ప్రవేశిస్తుంది. masterను మరచిపోతుంది. అప్పుడే బంధకారణమవుతుంది. masterను దృష్టిలో పెట్టుకొని తాను ముందుకు సాగినప్పుడు యిది మోక్షకారణముగా రూపొందుతుంది. ఒక్కొక్కసారి ఒక్కొక్క రకమైన నిర్ణయానికి వస్తుంది. నిర్ణయాలకు వస్తాయిగాని ఆచరణకు రాలేదు.

ఒకానొక సమయము లోపల జింకలున్నాయి చూడండి అవి అరణ్యము లోపల పెద్ద conference జరుపుకున్నాయి. ఈ conference లో ఏమిటి agenda. ఒక్కొక్క జింక లేచి తమకున్న శక్తుల నన్నింటిని చెప్పుకుంటున్నాయట. మన కాళ్ళు చూస్తే చాలా చిన్నగా వుంటున్నాయి. మనము చాలా వేగముగా పరుగెత్తగలము. మనము పరుగెత్తటమే గాదు ఎంతైనా jump చేయగలము. ఎవ్వరు కూడను మనలను పట్టలేరు. అంత శక్తి మనలో వుంటున్నది. ఇంత శక్తి వుండి కూడను మనము కుక్కలను చూస్తే ఎందుకు భయపడాలని. యీ subject పైన అందరు కూడను discuss చేశాయి. ఔనౌను యీ జింక చెప్పినది సత్యము. మనకు సర్వశక్తులు వుంటున్నాయి ఒక్క కాలితో తన్నిమంటే మనిషిలో వున్న ప్రేగులు కుప్పగా రాలిపోతాయి ఆశక్తి మన కాళ్ళలో వుంటున్నాయి. మన శక్తి దేనికి లేదు. ఎవరైనా పట్టటానికి వస్తే పట్టలేరు. ఎన్ని ప్రయత్నములు చేసినా మనలను పట్టేవారు లేరు. కుక్కను మొరిగే శక్తి వుంటున్నది. పట్టటానికి పోతే సులభముగా చిక్కిపోతాయి. లేదో ఒక మాంసము ముక్క పడేస్తే సులభముగా వశమైపోతుంది. ఒక బెల్లము ముక్క వేస్తే వశమైపోతుంది. కానీ ఆవిధముగా మనము వశమునకాము. ఎక్కడైనా మనిషిని చూసిందంటే పరుగెత్తిపోతాము మనము. భయము కాదు వారికి చిక్కకూడదని. సాత్త్విక హృదయులము. మనకు ఎప్పుడు కూడను గడ్డి, పండో ఫలమో యిలాంటివి భుజించేది మనస్వభావము. కానీ మనము యే విధముగా కూడను ఒక జీవిని హింసించి ఒక ప్రాణిని హింసించి ఒక ప్రాణిని హింసించి భుజించే గుణము మనలో లేదు. శుద్ధ సాత్త్విక ప్రాణులను మనము. అలాంటి మనము యీ చిల్లర చిల్లర కుక్కలకంతా ఎందుకు భయపడాలి. ఈ విషయములో మనమందరము నిర్ణయాన్ని తీసుకోవాలి. ఔను ఔనని అందరూ చేతులెత్తుతారు. ఓటు వేశారు. రేపటినుండి మనము కుక్కలకు

భయ పడకుండా వుండాలని నిర్ణయించుకున్నాయి ఆ conference. ఈ నిర్ణయం చేసుకున్నాక ఒక జింక vote of thanks చెబుతున్నది. ఈ thanks చెబుతున్న సమయములో ఒక తుక్క మోగటం వినిపించింది. ఒక్క జింక అక్కడ లేదు. ఎక్కడకు పరుగెత్తాయో. చూడండి నిర్ణయమైతే చేసుకున్నాయి కానీ ఆచరణలో పెట్ట లేక పోయాయి. అల్లానే వుంటున్నాయి యీ నాడు. మనము మనసును జయించాలి. ఇంద్రియములు నిగ్రహించాలి. మనము నిర్ణయాలు చేసుకుంటున్నాము కాని మనము ఆచరణలో పెట్ట లేకుండా వున్నాము. అదే రీతిగా మనసు కూడను నేను ఆత్మ యొక్క సంకల్ప శక్తిని అని అనుకుంటుంది. కాని అది మరచిపోతుంది. ఆత్మ భావమునకు చోటివ్వకుండా జగద్భావములో ప్రవేశిస్తుంది.

కొంతమంది వుంటుంటారు. మినిస్టర్సు ప్రక్కన సెక్రెటరీలు. మినిష్టరు కంటె సెక్రెటరీలను ఎక్కువ గౌరవిస్తూ వుంటారు. ఎందుకంటె ఆఫైల్సు అంతా వారే చూస్తారు. ఒక దేవుని చూడాలనుకుంటే కూడా ముందు పూజారికి నమస్కారము చేయాలి. అదే విధముగానే మనస్సు తనయొక్క దైవత్వమనే ఆత్మతత్వాన్ని ప్రక్కను పెట్టి తనపైన తాను ఆధారపడి వుంటుంది. మానవుడు యీ మనసును అనుసరించటం చేతనే అనేక రకములైన దుఃఖములకు విచారములకు గురౌతున్నాడు.

మనసు నాధారముగ గాను మానవుండు
పశువు కంటెను హీనమై పతనమగును
బుద్ధి నాధారముగ గాను బుధజనుండు
పశుపతిగ మారునని పల్కె పర్తివిభుడు.

మనము మనసు నాధారముగా చేసుకుంటె పశువుగా మారతాము. బుద్ధి నాధారముగా చేసుకుంటె పశుపతిగా మారతాము. కనుక మనో బుద్ధుల సన్నిహితమైన భావములో మనము మన జీవితమును కొంతవరకు ప్రవేశ పెట్టాలి. మనస్సు తోచినట్లంతా ప్రయాణము చేయకూడదు. దీనితో పాటు హే మనసా! యీ విధముగా పోకూడదు. బుద్ధి నీవు నిర్ణయము చేయి యీ విధముగా పోవచ్చునా కూడదా!' చిన్న ఉదాహరణము. మనస్సు blind గా చెబుతుంది మనం పుట్టపర్తి పోదాం అని. అప్పుడు బుద్ధి చెబుతుంది. సార్! ఓపిక పట్టండి స్వామి పుట్టపర్తిలో వున్నారా లేదా విచారించండి. తరువాత వున్నాడు అని అంటుంది. అవును వున్నాడు. నీవు ఎట్లా పోతావు యీ సమయములో బస్సు ట్రైను యేమైనా వుందా లేదా అని విచారించాలి. ఈ విధముగా అన్నింటిని సక్రమముగా విచారణ చేసి నీవు ప్రయాణము చేస్తే మార్గము లోపల యేవిధమైన బాధలు పడకుండా మీరు గమ్యాన్ని చేరుతారు. ఏదో అర్ధరాత్రి లోపల పుట్టపర్తికి పోవాలని లేచింది లేచినట్లు వెళ్ళిపోతే ఎక్కడకు

పోదు. కనుక నీవు ప్రతి దానికి కాల కారణ కర్తవ్యములు విచారించాలి.

ఇప్పుడొక చిన్న ఉదాహరణ చూడండి. తెల్లవారి తొమ్మిది గంటలకు మీరు ప్రయాణమైనారు. ఒక బస్సులో కూర్చున్నారు. మరు తెల్లవారి తొమ్మిది గంటలకు బయలుదేరిన వారు ఒక గంటకు పోయి పుట్టపర్తి చేరుతారు. ఎట్లా నీవు ప్రయాణము చేశావు బస్సులో. ఇకడ కాల, కర్మ, కారణం స్వామిని దర్శించారు. యీ మూడు జరిగేటప్పటికి కర్తవ్యం నెరవేరుతుంది. ఒక స్వప్నం వచ్చింది నీకు. నీవు బెంగుళూరులో వుంటున్నావు. స్వప్నములో చూస్తే స్వామి యొక్క దర్శనం కోసం ట్రైనులో కూర్చున్నావు. ఇది సత్యమా అసత్యమా. అంటే యీ జాగ్రత్తలో కాలకర్మ కారణ కర్తవ్యములు వుంటున్నాయి. కాని స్వప్నములో యీ నాలుగు లేవు. ఎట్లాగంటే నీవు బెంగుళూరులో ఎప్పుడు బయలుదేరావు. no time. దేంట్లో నీవు చేరావు పుట్టపర్తికి. అది కూడా లేదు. కారణం ఏమిటి? యేదీ తెలియదు నీకు. ఈ మూడు లేనప్పుడు యింక దేనిని నీవు అనుభవించావు. స్వామిని చూచావు. కర్తవ్యము ఏది అయింది. కాల కర్మ కారణములతో చేరినప్పుడే కర్తవ్యము fruitful గా వుంటుంది. కానీ స్వప్నమునకు జాగ్రత్తకు యిదే సంబంధము. ఈ జాగ్రత్తలో అన్ని యింద్రియముల ద్వారా అనుభవిస్తున్నాము మనము. స్వప్నములో అన్ని మనస్సుతోనే అనుభవిస్తున్నాము మనము. చూశారా! ప్రతి ఒక్కటి మనస్సు ద్వారానే అనుభవిస్తున్నాము. ఈ స్వప్నము లోపల యీ వరండాలో ఇంత మంది లోపల స్వామి మాట్లాడు తున్నట్లుగా నీవు వింటున్నావు. మనస్సు ఏమి చేసింది? ఈ బిల్డింగును సృష్టించింది. ఈ వరండాను కూడా సృష్టించింది. ఇక్కడ మాటలను సృష్టించింది. ఎందుకంటె యీ స్వప్నము లోపల నీకు నోరు లేదు. ఆ స్వప్నములో నీ కన్నులు లేవు కాని లేని కన్నులను, లేని నోరును, లేని చెవులను, లేని వృక్షాలను అన్నింటిని సృష్టించింది. ఇవంతా సృష్టించింది మనస్సే కనుకనే యీ మనస్సే సర్వము create చేసింది. కనుక నీ మంచి చెడ్డలకు మూలకారణం మనస్సే. మంచి సంకల్పములను అభివృద్ధి పరచుకున్నప్పుడు మంచి result మనకు వస్తుంది. చెడ్డ సంకల్పములను అభివృద్ధి పరచుకున్నప్పుడు చెడ్డ ఫలితమునే మనం అనుభవము పొందుతాము. కనుక సంకల్ప వికల్పములతో కూడినది మనస్సని మనము నిర్ణయము చేసుకోవాలి. కనుక సంకల్పములు మంచిగా వుంటె మనసు మంచిగా వుంటుంది. దృష్టి మంచిగా వున్నప్పుడు సృష్టి మంచిగా వుంటుంది. కనుక సృష్టి మంచి చెడ్డలు నిర్ణయించాలంటె మొట్టమొదట మన దృష్టిని మనము నిర్ణయము చేసుకోవాలి. దృష్టిని సరిగా వుంచుకోవాలంటె మన సంకల్పాలు సరిగా వుంచుకోవాలి. ఈ సంకల్పాలు సరియైన పరిశుద్ధమైనవిగా వుండాలనుకుంటె మనస్సు పవిత్రముగా వుండాలి. మన సుఖాలకు, దుఃఖాలకు మూలకారణము మన మనస్సు

మరొకరు కారకులు కానే కాదు. వానివలన నాకీకష్టము జరిగింది, వీనివల్ల నాకీకష్టము వచ్చింది అను కేవలం ఒక బలహీనత. ఏది ఎప్పుడెప్పుడెక్కడెక్కడ ఏది జరగాలో అది జరగాలి. ఎవరు ఎప్పు ఎక్కడ, ఏమి, ఎవరితో యీ ఐదు చక్కగా విచారణ చెయ్యాలి. ఇవన్నింటిని విచారించినప్పుడే దాని విషయము చక్కగా మనకు తెలుస్తుంది. ఇవన్నీ మనము యోచించటం లేదు. ఎందుకు plane పోయింది? [illegible] అనే దానితో మనకు పూర్తి [illegible] రాదు. ఎప్పుడు, ఎవరు, ఎందుకు అనేవి చూడాలి అక్కడ. ప్రతి విషయమునందును మనస్సు యొక్క దివ్యశక్తిని మనము ఎక్కువగా విశ్వసించాలి. ఆత్మ సంకల్ప శక్తియే మనస్సు. మనస్సు ప్రత్యేకించి [illegible] కాదు. దీనికి అంతర్భూతమై ఆత్మ వుంటున్నది. మొట్టమొదట senseలు. ఈ senseలపైన mind. mind పైన బుద్ధి. బుద్ధిపైన ఆత్మ. కనుక ఆత్మకు బుద్ధి చాలా సన్నిహితంగా వుంటున్నది. కాబట్టి ఆత్మను బుద్ధి అనుసరిస్తున్నది. ఈ బుద్ధిని మైండ్ అనుసరించాలి. తనకంటె పైనవున్న బుద్ధిని అనుసరించకుండా తనకంటె క్రింద నున్న యింద్రియములను అనుసరిస్తున్నది. క్రిందివాటిని అనుసరిస్తున్నది గాని పైవాటిని అనుసరించటం లేదు. కనుకనే కొన్ని దుఃఖములకు, కష్టములకు, విచారములకు గురౌతున్నది. తనకంటె చిన్నదైన చెలికత్తెను అనుసరించిన కైకకు ఏగతి పట్టింది. తనకంటె పెద్దవాడైన దశరథుని అనుసరించివుంటే యీ కైక బాధలను గురి అయ్యి వుండేది కాదు. కైకకు నాథుడు దశరథుడు. నాథుని అనుసరించలేదు. servant ను అనుసరించింది కనుకనే అపకీర్తుల పాలైంది. తన ప్రాణనాథుని కూడను కోల్పోయింది. తనకంటె తక్కువ వున్నవానిని అనుసరించ కూడదు. ఇంద్రియములు దేహాన్ని అనుసరిస్తాయి. ఇంద్రియములు మనస్సును అనుసరించాలి. మనస్సు బుద్ధిని అనుసరించాలి. బుద్ధి ఆత్మను అనుసరించాలి. సక్రమమైన మార్గము. కనుక యీ సక్రమమైన మార్గమును మనము అనుసరించినప్పుడు సరైన ఆనందము నందుకోగలము. పిల్లలు మీ senseలను మీరనుసరించ కూడదు. మైండు బుద్ధిని బుద్ధి ఆత్మను యీవిధంగా అనుసరించాలి. పైవారిని గౌరవించినప్పుడు క్రిందివారు మనలను గౌరవిస్తారు. నీ మాస్టరుకు నీవు నమస్కారము చేయి అప్పుడు నీక్రిందివారు నీకు నమస్కారము చేస్తారు. నీవు నీ పెద్దవారికి నమస్కారము చేయకుండా గౌరవించనప్పుడు నీక్రిందివారు నిన్నే విధముగా గౌరవించుతారు. ఎదుటివారు నిన్ను గౌరవించాలనుకుంటున్నావుగాని నీవు పైవారిని గౌరవిస్తున్నావా? నీవు మొట్టమొదటు ఇతరులను గౌరవించి తరువాత నీ గౌరవమును అందుకో. పిల్లలు యీవిషయమును చక్కగా గుర్తించాలి. మొట్టమొదటు పెద్దలను గౌరవించండి.

1990 ఫిబ్రవరి 15వ తేదీ గురువారం త్రయీబృందావనంలో భగవాన్ బాబావారిచ్చిన దివ్యోపన్యాసం.